# PM Greets President and People of Republic of Korea on the 70th Anniversary of the Outbreak of the Korean War

June 25, 2020

## కొరియా యుద్ధం సంభవించి 70వ వార్షికోత్సవం సందర్భంగా రిపబ్లిక్ ఆఫ్ కొరియా అధ్యక్షుడు మరియు ప్రజలను అభినందించిన ప్రధాన మంత్రి

జూన్ 25, 2020

1950లో కొరియా యుద్ధం సంభవించి 70వ వార్షికోత్సహాన్ని పురస్కరించుకొని, కొరియా ద్వీపకల్పంలో శాంతిని నెలకొల్పడంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వీరులకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఘనమైన నివాళి అర్పించారు.

ఈ మహోన్నతమైన సందర్భానికి గుర్తుగా రిపబ్లిక్ ఆఫ్ కొరియా(ఆర్ఓకే), సియోల్‌లో నిర్వహించిన స్మారక వేడుక సందర్భంగా ప్రధాన మంత్రి వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ వేడుకను ఆర్ఓకే మినిస్ట్రీ ఆఫ్ పేట్రియాట్స్ అండ్ వెటరన్స్ అఫైర్స్ నిర్వహించింది అలాగే ఆర్ఓకే అధ్యక్షుడు శ్రీ మూన్ జే-ఇన్ దీనికి అధ్యక్షత వహించారు. ఆర్ఓకే యుద్ధ ప్రయత్నాలకు, 16 పారా ఫీల్డ్ ఆసుపత్రి మోహరింపు రూపంలో భారత్ అందించిన సహకారాన్ని ప్రధాన మంత్రి తన సందేశంలో గుర్తుచేశారు. యుద్ధం సందర్భంగా ఈ ఆసుపత్రి సమర్థవంతమైన సేవలను అందించింది అలాగే సైనికులు మరియు పౌరులు ఉభయులకూ అత్యవసర వైద్య సహాయం కల్పించింది. యుద్ధంతో సర్వనాసనం అయిన స్థాయి నుంచి ఒక గొప్ప దేశాన్ని నిర్మించుకోవడంలో కొరియా ప్రజలు చూపిన అకుంఠిత శ్రమ, శక్తియుక్తులు మరియు పట్టుదలకు ప్రధాన మంత్రి అభినందనలు తెలిపారు. అలాగే కొరియా ద్వీపకల్పంలో శాంతి మరియు స్థిరత్వాన్ని నెలకొల్పడంలో ఆర్ఓకే ప్రభుత్వ ప్రయత్నాలను కూడా ఆయన కొనియాడారు. కొరియా ద్వీపకల్పంలో శాశ్వత శాంతి నెలకొనడం కోసం భారత్ ప్రభుత్వం మరియు ప్రజల తరఫున ప్రధాన మంత్రి శుభాకాంక్షలను తెలియజేశారు.

అధ్యక్షుడు మూన్‌తో పాటు, ఆర్ఓకే నేషనల్ డిఫెన్స్ మంత్రి, ఇతర కేబినెట్ మంత్రులు, యుద్ధం సందర్భంగా ఆర్ఓకేకు సాయం అందించిన

దేశాలకు చెందిన రాయబారులు మరియు కొరియాకు చెందిన విశిష్ట పౌరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

**న్యూఢిల్లీ**
**జూన్ 25, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.